## క్లుప్తంగా

### విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



వ్యాస రచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఎచ్చెర్ల క్యాంపస్: శ్రీసత్యసాయి సేవా విద్యా విభాగం ఆధ్వర్యంలో ఎచ్చెర్లలోని శ్రీవేంకటేశ్వర గ్రూప్ ఆఫ్ కళాశాలల్లో సత్యసాయి జయంతి ఉత్సవాల్లో భాగంగా వ్యాస రచన పోటీలు మంగళవారం నిర్వహించారు. విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయిలో విద్యార్థులను బహుమతులు అందజేయనున్నారు. ఈ పోటీలను సత్యసాయి సేవా సంస్థ ప్రతినిధి అంపోలు లక్ష్మణరావు, ఫిజికల్ డైరెక్టర్ వి.రామ్మోహన్‌రావు పర్యవేక్షించారు.

### ఫ్యామిలీ డాక్టర్ పేదలకు వరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

జి.సిగడాం: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని జి.సిగడాం వైద్యాధికారి బి.యశ్వంత్ అన్నారు. మండలంలోని సీతంపేట సచివాలయం పరిధిలో నక్కపేట, గేదెలపేట గ్రామాలలో మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. మంచానికి పరిమితమైన రోగుల ఇళ్లకు వెళ్లి వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు అందజేశారు. ఎంఎల్‌హెచ్‌పీ సుభాషిణి, 104 వైద్యులు సురేష్‌కుమార్, ఏఎస్‌ఎంలు, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రమాదాల నివారణపై అవగాహన



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ సత్యనారాయణ

ఎచ్చెర్ల క్యాంపస్: రహదారి ప్రమాదాల నివారణ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎచ్చెర్ల ఎస్సై వి.సత్యనారాయణ అన్నారు. చిలకపాలెం కూడలిలో మంగళవారం రోడ్డు ప్రమాదాల నివారణపై వాహనదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్, సీటు బెల్టు పెట్టకపోవటం, రాంగ్ రూట్, డ్రంక్ అండ్ డ్రైవ్, అతివేగమే ప్రమాదాలకు కారణమన్నారు.

### రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు కొచ్చెర్ల విద్యార్థి



రాజును అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రణస్థలం: ఇటీవల జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి సెలక్షన్స్‌లో రణస్థలం మండలంలోని కొచ్చెర్ల జెడ్పీహెచ్‌ఎస్‌లో 6వ తరగతి చదువుతున్న ఒనుము రాజు రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం కిల్లి తిరుపతిరావు మంగళవారం తెలిపారు. రాజును వ్యాయామ ఉపాధ్యాయులు పైల సత్యవతి, వెంకటరమణ, ఉపాధ్యాయులు అభినందించారు.

### గ్రామాల అభివృద్ధే లక్ష్యం



మాట్లాడుతున్న వెంకటరమణ

జి.సిగడాం: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంజూరైన నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ కృషితో 21 గ్రామ సచివాలయాల్లో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఇప్పటికే సచివాలయాల భవనాలు 80 శాతం వరకు ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ చోళ్ల సత్యనారాయణ, ఈసీ గేదెల పురిపోతంనాయుడు పాల్గొన్నారు.

### మహిళా బిల్లుపై హర్షం

శ్రీకాకుళం అర్బన్: మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందడం హర్షణీయమని లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షుడు పొన్నాడ రవికుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మన రాష్ట్రంలోనూ ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాధాన్యమిస్తోందన్నారు.

# విఘ్నాధిపతికి విశేష పూజలు

వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయాలతో పాటు మండపాల్లో మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసమారాధనలు, సాయంత్రం నిమజ్జనోత్సవాలు ఘనంగా జరిగాయి. సాయంత్రం ఏర్పాటు చేసిన దీపారాధనలు ఆకట్టుకున్నాయి.

– సాక్షి నెట్‌వర్క్



శ్రీకాకుళం కల్చరల్ : సంపత్ వినాయకుని కల్యాణం



శ్రీకాకుళం కల్చరల్ : బలగ అయ్యప్ప ఆలయంలో గరిక పూజలు




శ్రీకాకుళం కల్చరల్ : స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు



శ్రీకాకుళం కల్చరల్ : లక్ష్మీగణపతికి పల్లకీసేవ



శ్రీకాకుళం కల్చరల్ : కాలభైరవాలయంలో గణపతికి పూజలు



శ్రీకాకుళం కల్చరల్ : ఏపీహెచ్‌బీ కాలనీలో దీపారాధనలు



శ్రీకాకుళం కల్చరల్ : విజయగణపతికి అభిషేకాలు



శ్రీకాకుళం కల్చరల్ : ప్రత్యేక అలంకరణలో విజయగణపతి

# గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ



రణస్థలం: గొర్లెపేట వినాయకుని మండపం వద్ద ప్రత్యేక దీపాలంకరణ



ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేటలో చిన్నారుల కోలాటం



లావేరు: మురపాకలో వినాయకుని విగ్రహం వద్ద భజనలు చేస్తున్న దృశ్యం

లావేరు: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు, ఆలయాల వద్ద మంగళవారం పూజలు, భజనలు నిర్వహించారు. మండలంలోని బుడుమూరులో వినాయకుని విగ్రహం వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. మండలంలోని మురపాక గ్రామంలోని మలిపెద్ది వారి వీధిలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద రామాలయం భజన బృందం సభ్యులు భజన కార్యక్రమాలు నిర్వహించారు.

**అన్నసమారాధన**

ఎచ్చెర్ల క్యాంపస్: గణపతి నవరాత్రుల్లో భాగంగా ఎచ్చెర్లలో మంగళవారం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఎస్‌ఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు సూర శ్రీనివాసరావు అన్నదానాన్ని ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించారు. ఫరీదుపేటలో గణనాథుని ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. చిన్నారుల కోలాటం ఆకట్టుకుంది.

**దీపాలంకరణ**

రణస్థలం: వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండలంలోని గొర్లెపేటలో వినాయక మండపం వద్ద స్వస్తిక్, ఓం, వినాయకుని ఆకారంలో మహిళలు, యువత దీపాలు వెలిగించారు. ప్రత్యేక పూజలు చేపట్టారు.

### వివాహిత అదృశ్యంపై ఫిర్యాదు

శ్రీకాకుళం క్రైమ్ : నగరంలోని నానుబాలువీధికి చెందిన ఓ వివాహిత అదృశ్యమైనట్లు రెండో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ పప్పల శ్రీనివాసరావు తెలిపారు. ఆర్టీసీ డ్రైవరుగా పనిచేస్తున్న గోవిందరావుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. భార్య క్యాన్సర్‌తో బాధపడుతోంది. అనారోగ్యాన్ని తలచుకుంటూ తీవ్ర మనోవేదనకు గురవుతుండేది. ఈ క్రమంలో సోమవారం అర్ధరాత్రి 12:30 గంటలకు బాత్రూమ్‌కని వెళ్లి తిరిగి రాలేదు. అన్నిచోట్లా వెతికినా ఫలితం లేకపోవడంతో మంగళవారం రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఎన్.లక్ష్మణరావు తెలిపారు.

### వాస్తవికవాది గురజాడ



మాట్లాడుతున్న భమిడిపాటి గౌరీశంకర్

శ్రీకాకుళం కల్చరల్: వాస్తవిక వాది, సాంఘిక సంస్కర్త గురజాడ అప్పారావు అని ప్రముఖ తెలుగు ఉపన్యాసకులు భమిడిపాటి గౌరీశంకర్ అన్నారు. స్థానిక ఉపనిషన్మందిరంలో మహతి, మందిరం సంయుక్త నిర్వహణలో నిర్వహిస్తున్న సాహిత్య గణపతి ఉత్సవాలలో భాగంగా మంగళవారం గురజాడ-ముత్యాల సరాలు అనే అంశంపై ప్రసంగం జరిగింది. కార్యక్రమంలో సంపత్‌కుమార్, జంధ్యాల శరత్‌బాబు, ఈశ్వరరావు, విశ్వేశ్వరరావు, తోట గోపాలరావు, నర్సింహమూర్తి, బాబూరావు, కామేశ్వరరావు పాల్గొన్నారు.

### లాన్‌టెన్నిస్ పోటీలకు పలువురు ఎంపిక



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

శ్రీకాకుళం న్యూకాలనీ: కాకినాడలో త్వరలో జరగనున్న లాన్‌టెన్నిస్ రాష్ట్రస్థాయి పోటీలకు అనిల్ టెన్నిస్ అకాడమీ నుంచి అండర్-14 విభాగంలో ఐదుగురు బాలికలు, ఐదుగురు బాలురు, అండర్-17 విభాగంలో బాలుడు ఎంపికైనట్లు స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్, కోచ్ కల్యాణ శంకరరావు తెలిపారు. వీరిని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సభ్యులు ఎం.సాంబమూర్తి, బి.రమణ, మాధవరావు, హెడ్ కోచ్ అనిల్ కుమార్, శంకరరావు అభినందించారు.

# త్యాగధనులను ఆదర్శంగా తీసుకోవాలి



గాంధీ మందిరంలో విద్యార్థులు, టూరిజం ప్రతినిధులు



టీపీఎం హైస్కూల్‌లో పర్యాటకశాఖ అధికారులు, విద్యార్థులు

శ్రీకాకుళం అర్బన్: దేశ స్వాతంత్య్రం కోసం త్యాగధనులు చూపిన తెగువ, పోరాటాన్ని యువత, విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా పర్యాటకశాఖ అధికారి కె.నారాయణరావు అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం నగరంలోని గాంధీ మందిరం స్వాతంత్య్ర సమరయోధుల స్మృతివనాన్ని పర్యాటకశాఖ, రోటరీ క్లబ్ శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల టూరిజం సమన్వయంతో హిస్టరీ విద్యార్థులు, యువక్లబ్ సభ్యులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా నారాయణరావు, టూరిజం కో-ఆర్డినేటర్ డాక్టర్ గీతా శ్రీకాంత్‌లు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా గాంధీ మందిరంతో పాటు 105 అడుగుల ఎత్తులో జాతీయ జెండా, 40 మంది స్వాతంత్య్ర సమరయోధులు, సంఘ సంస్కర్తలతో కూడిన చారిత్రక ప్రదేశంగా స్మృతివనం శ్రీకాకుళం ఖ్యాతిని చాటిచెప్పిందన్నారు. అనంతరం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో టూరిజం లెక్చరర్ ప్రతిష్ఠ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్: ప్రతి విద్యార్థి సామాజిక బాధ్యతతో మొక్కలు నాటాలని జిల్లా పర్యాటకశాఖ అధికారి ఎన్.నారాయణరావు అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళంలోని టీపీఎం హైస్కూల్‌లో యువ పర్యాటక క్లబ్, రోటరీ క్లబ్ శ్రీకాకుళం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యువ క్లబ్ కో-కన్వీనర్, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ గీతా శ్రీకాంత్, హెచ్‌ఎం చంద్రశేఖర్, ఉపాధ్యాయులు నీరజ, గాయత్రీ ఇంటెక్ కన్వీనర్ రాధాప్రసాద్, పర్యాటకశాఖ అసిస్టెంట్ టూరిజం అధికారి డి.రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి ప్రాధాన్యం



లబ్ధిదారునికి పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

గార: మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని వైఎస్సార్ సీపీ యువ నేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. మంగళవారం శ్రీకూర్మం పంచాయతీ ఎస్.మత్స్యలేశం సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధికి బాటలు వేసింది మంత్రి ధర్మాన ప్రసాదరావు అని గుర్తు చేశారు. సునామీ సమయంలో జిల్లాకు అత్యధికంగా ఇళ్లు మంజూరు చేశారన్నారు. వేట నిషేధ భృతిని రూ. 4 వేలు నుంచి రూ. 10 వేలు పెంచినట్లు తెలిపారు. వేట సాగిస్తూ ప్రమాదవశాత్తూ మత్స్యకారుడు మరణిస్తే రూ.10 లక్షలు పరిహారాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు. మత్స్యకారులను వాడుకొని వదిలేసిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గొండు రఘురామ్, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బరాటం నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ అంధవరపు రామలక్ష్మి, సర్పంచ్ గోరు అనిత, అంధవరపు బాలకృష్ణమూర్తి, ఉప్పాడ గణేష్, ఊట అప్పలనాయుడు, కొయ్యాన నాగభూషణం, యాళ్ల నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# డాబా గార్డెనింగ్‌కు ప్రోత్సాహం



సమావేశంలో పాల్గొన్న సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: డాబాపై మొక్కలు పెంచేందుకు ముందుకురావాలని సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్ గ్రూపు(సీటీజీ) నిర్వాహకురాలు పేర్ల అనూరాధ పిలుపునిచ్చారు. డీసీసీబీ కాలనీలో మంగళవారం గ్రూపు సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డాబాపైనే కూరగాయలను పండించుకుని తినాలనేదే తమ గ్రూపు లక్ష్యమన్నారు. ఆసక్తి గల వారికి తగిన సలహాలు, సూచనలు ఇస్తామని, మొక్కలను, విత్తనాలు సైతం సరఫరా చేస్తామని చెప్పారు. అనంతరం ఏరువాక ఫౌండేషన్ నిర్వహించిన మిద్దితోట పోటీల్లో బహుమతిని పొందిన అనూరాధను సత్కరించారు. కార్యక్రమంలో విజయ రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్రంగా ఓటర్ల జాబితా



రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న ఎస్‌డీసీ మురళీకృష్ణ

రణస్థలం: అని రాజకీయ పార్టీల ప్రతినిధుల ఆమోదంతో ఓటర్ల జాబితా సమగ్రంగా తయారు చేస్తున్నామని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎచ్చెర్ల నియోజకవర్గం ఓటర్ల నమోదు అధికారి పి.మురళీకృష్ణ తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం ఓటర్ జాబితాపై సమావేశం నిర్వహించారు. ఓటర్ జాబితాలో తొలగింపులు, సవరణలు, చేర్పుల జాబితాను పార్టీల ప్రతినిధులకు ఇవ్వడం జరిగిందని, ఏమైనా అక్షేపణలు ఉంటే తెలియజేయాలన్నారు. ఒకే కుటుంబం ఒకే బూత్‌లో ఉండేలా సర్వే సమగ్రంగా చేర్చామని తెలిపారు. 18 ఏళ్లు నిండిన యువతీ, యువకుల ఓట్లు కొత్తగా చేర్చామన్నారు. నియోజకవర్గంలోని 2,35,639 ఓట్లుకు గాను 2,32,203 ఓటర్ల ఇళ్లకు వెళ్లి పరిశీలించామన్నారు. ఎచ్చెర్ల మండలంలోని బొంతలకోడూరు గ్రామంలో ఇంటింటికీ ఓటర్ సర్వే సక్రమంగా జరగలేదని పలువురు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో రణస్థలం, లావేరు, జి.సిగడాం తహసీల్దార్లు సనపల కిరణ్‌కుమార్, దిలీప్ చక్రవర్తి, పప్పల వేణుగోపాల్ పాల్గొన్నారు.

# జగనన్న ప్రభుత్వం మహిళా పక్షపాతి




మాట్లాడుతున్న ఎంపీపీ మొదలవలస చిరంజీవి

ఎచ్చెర్ల: జగనన్న ప్రభుత్వం మహిళా పక్షపాతి అని ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. పొన్నాడ పంచాయతీ సచివాలయం-2 పరిధిలో పల్లెపల్లెకు ఎంపీపీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల పేరిట అమలు చేసిన పథకాలను వివరించారు. ఈ గ్రామంలోని లబ్ధిదారులకు ఆసరా ద్వారా రూ.1.64 కోట్లు, పావలా వడ్డీ రూ.26.83 లక్షలు, చేయూత రూ.1.44 కోట్లు, చేదోడు రూ.90 వేలు, జగనన్న తోడు రూ.2.60 లక్షలు, వైఎస్సార్‌బీమా రూ.లక్ష లబ్ధి చేకూరిందన్నారు. పొన్నాడ 1, 2 సచివాలయాల పరిధిలోని లబ్ధిదారులకు మొత్తం రూ.8.56 కోట్లు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ముద్దాడ శంకర్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అంబటి రాంబాబు, మూగి శ్రీరాములు, స్థానిక సర్పంచ్ నేతింటి యమున, నేతింటి నీలమప్పడు, స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు అల్లు తులసమ్మ, పొదిలాపు వెంకటరమణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కన్నప్పడు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్వా రంగానికి పెద్దపీట



రొయ్యిల చెరువును పరిశీలిస్తున్న అప్పలనాయుడు, తదితరులు

ఎచ్చెర్ల: ఆక్వా రంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని, రొయ్యిల పెంపకందారులకు పలు రాయితీలను ఇస్తోందని ఎచ్చెర్ల నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకుడు లుకలాపు అప్పలనాయుడు తెలిపారు. మండలంలోని బుడగట్లపాలెం, కుప్పిలి గ్రామాలలో రొయ్యిలు చెరువులను మంగళవారం సందర్శించారు. రొయ్యిలు పెంపకందారులకు పలు సూచనలు అందించారు. ఈ ప్రభుత్వం ప్రత్యేకంగా డీజిల్, విద్యుత్ రాయితీ, 24 గంటలూ కరెంట్ ఇస్తూ ఆక్వా రంగానికి తోడ్పాటు అందిస్తుందన్నారు. గోవిందపురం మాజీ సర్పంచ్ గొర్లె రామినాయుడు, పార్టీ నాయకులు పెరుమాళ్ల రమణ, పట్నాన పారంనాయుడు, దన్నాన రాంబాబు, జగ్గరోతు రాము, పతివాడ గురునాయుడు తదితరులు ఉన్నారు.

# ఆలోచనలు ఉన్నతంగా ఉండాలి



మాట్లాడుతున్న లక్ష్మణరావు

శ్రీకాకుళం కల్చరల్: బాహ్య సౌందర్యం కన్నా అంతర్ సౌందర్యానికి అధిక ప్రాధాన్యమివ్వాలని సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.లక్ష్మణరావు అన్నారు. స్థానిక బ్యాంకర్స్ కాలనీలోని సాయిబృందావనంలో నిర్వహిస్తున్న 'సత్యసాయి బ్యూటీ క్లినిక్‌ను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా బ్యూటీ క్లినిక్‌లో బాహ్య సౌందర్యంపైనే శిక్షణ ఇస్తారని, ఇక్కడ మాత్రం ప్రతి రోజు ఓంకారం చేయడం, ప్రణవ ధ్యానం, భక్తి పూర్వక నామ సంకీర్తన, నిస్వార్థసేవలు, మంచి రచనలు చదవడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల అంతర్ సౌందర్యం ఏర్పడుతుందన్నారు. ఆరోగ్యకరమైన మనసు వల్ల ఆరోగ్యకరమైన శరీరం ఏర్పాటవుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌చార్జి బోయిన నరసింహమూర్తి, మందిర కన్వీనర్ ఎ.ప్రసాద్ పాల్గొన్నారు.

# చురుగ్గా జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే



జి.సిగడాం: సీతంపేటలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



లావేరు: తాళ్లవలస వైద్య తనిఖీలు చేస్తున్న సిబ్బంది

జి.సిగడాం: మండలంలోని సీతంపేట, వాంద్రంగి, మెట్టవలస, చీడిపేట గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేలో భాగంగా మంగళవారం వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వైద్య పరీక్షలు చేపట్టారు. ఈ నెల 30వ తేదీ నుంచి గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలను అందిస్తామని జి.సిగడాం ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు పొన్నాడ హరితశ్రీ, బుడుమూరు యశ్వంత్ తెలిపారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

లావేరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శి దేశెట్టి తిరుపతిరావు అన్నారు. మండలంలోని తాళ్లవలస సచివాలయం పరిధిలోని గ్రామాల్లో మంగళవారం వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వైద్య తనిఖీలు నిర్వహించారు.

# విద్యార్థుల్లో నైతిక విలువలు పెరగాలి



పోటీలను పర్యవేక్షిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణరావు

శ్రీకాకుళం కల్చరల్: విద్యార్థుల్లో నైతిక విలువలు, ఆధ్యాత్మిక చింతన పెంచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని సత్యసాయి సంస్థల రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.లక్ష్మణరావు తెలిపారు. శ్రీకాకుళం ప్రభుత్వ జూనియర్ మహిళ కళాశాల, ఆదిత్య డిగ్రీ కళాశాలల పర్యవేక్షణలో 8,9,10 తరగతి విద్యార్థులకు 'ఆచార్యదేవో భవ' అంశంపైన, ఇంటర్, పాలిటెక్నిక్ విద్యార్థులకు 'ప్రకృతియే ఉత్తమ గురువు' అనే అంశం, డిగ్రీ ఆపై స్థాయి విద్యార్థులకు 'మానవత్వం పెంపొందించే విద్యావశ్యకత' అనే అంశంపై పోటీలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా సుమారు రెండు లక్షల మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారని లక్ష్మణరావు తెలిపారు.